www.dainamicnews.com

శుభోదయ

డైనమిక్

ప్రజల కోసం - ప్రగతి కోసం

dianamicnews Tv
dianamicnews.epaper.com

విలేకరులు కావలెను

తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న డైనమిక్ దినపత్రికలో అన్ని మండలాల వారీగా విలేకరులు కావలెను.

డైనమిక్

CELL : 96523 03089

తెలంగాణ- ఏపి | సంపుటి : 1 | సంచిక : 176 | పేజీలు : 4 | ఎడిటర్ : పర్వతం పరమేష్ | ఆదివారం 1 నవంబర్ 2026 | వెల : 4/-

భారత వ్యతిరేక శక్తుల కుట్ర!

- దేశ విభజనకు ప్రయత్నాలు..
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- సోషల్ మీడియాలో అబద్ధాలు, వదంతులతో అస్థిరత సృష్టించే యత్నం
- భారతీయుల ఐక్యతే దేశానికి రక్షణ కవచం
- సర్దార్ పటేల్ 151వ జయంతి వేడుకల్లో ప్రధాని మోదీ వ్యాఖ్యలు

ఢిల్లీ మార్చ్‌కు రాహుల్ పిలుపు!

- అనుమతి లేదన్న పోలీసులు.. దేశ రాజధానిలో రాజకీయ వేడి
- నవంబర్ 1న రామ్‌లీలా మైదానంలో ఇండీ కూటమి భారీ ర్యాలీ
- మోదీ, అమిత్ షా, ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా నిరసన
- ట్రాఫిక్ ఆంక్షలు.. భారీ భద్రతా ఏర్పాట్లు

వేలం ద్వారా నిధుల సమీకరణకు

సీఎం యోచన

550 ఎకరాల భూమి.. తెలంగాణ రాజకీయాల్లో కొత్త దుమారం!

మియాపూర్ భూములపై సుప్రీంకోర్టు తీర్పు..

- వేల కోట్ల ఆస్తి వినియోగంపై కాంగ్రెస్–బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం
- ప్రభుత్వానికి అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు
- భూమిని వేలం వేస్తామన్న సీఎం రేవంత్‌రెడ్డి
- బీఆర్ఎస్ అభ్యంతరం.. భవిష్యత్ తరాల ఆస్తిని అమ్మొద్దని డిమాండ్
- 400 ఎకరాలు ఖాళీ.. 150 ఎకరాల్లో నివాసాలు
- భూముల వినియోగంపై సర్కారు నిర్ణయంపై ఉత్కంఠ

హైదరాబాద్

హైదరాబాద్ శివారు మియాపూర్‌లోని 550 ఎకరాల ప్రభుత్వ భూమి వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసింది. రెండు దశాబ్దాలకు పైగా కొనసాగిన న్యాయపోరాటానికి సుప్రీంకోర్టు తీర్పుతో తెరపడగా.. ఇప్పుడు ఆ భూముల భవిష్యత్తుపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం మొదలైంది. ప్రభుత్వానికి చెందిన విలువైన భూమిని ఎలా వినియోగించాలనే అంశం రాజకీయ వివాదంగా మారింది. మియాపూర్ గ్రామంలోని సర్వే నంబర్లు 100, 101 పరిధిలో ఉన్న సుమారు 550.39 ఎకరాల భూమిపై ప్రైవేటు వ్యక్తులు, సంస్థలు దాఖలు చేసిన అప్పీళ్లను అక్టోబర్ 29న సుప్రీంకోర్టు కొట్టివేసింది. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ.. ఈ భూమిపై ప్రభుత్వ యాజమాన్య హక్కును ధ్రువీకరించింది. భూమిపై హక్కులు - మిగతా3లో

మోడల్ స్కూళ్లకు పబ్లిక్ స్కూళ్ల హోదా!

- రూ.787.54 కోట్లతో విద్యాశాఖ భారీ ప్రణాళిక
- 194 పాఠశాలల్లో 1 నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్య
- 2027–28 విద్యా సంవత్సరం నుంచి అమలుకు ప్రతిపాదనలు
- అదనంగా 58,200 సీట్లు.. ప్రాథమిక విద్యకు పెద్దపీట

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలోని మోడల్ పాఠశాలల రూపురేఖలు మారనున్నాయి. ప్రస్తుతం 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్య అందిస్తున్న 194 మోడల్ స్కూళ్లను తెలంగాణ పబ్లిక్ స్కూళ్లుగా (టీపీఎస్) మార్చేందుకు విద్యాశాఖ కసరత్తు చేస్తోంది. ఇందుకోసం రూ.787.54 కోట్లతో సమగ్ర ప్రణాళిక రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించింది. ప్రభుత్వ ఆమోదం లభిస్తే 2027–28 విద్యా సంవత్సరం నుంచి కొత్త విధానం అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. మోడల్ - మిగతా3లో

సీఈసీపై ఇండీ కూటమి బహిరంగ అభిశంసన!

- జ్ఞానేశ్ కుమార్‌పై ఖర్గే తీవ్ర ఆరోపణలు
- ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేయాలని డిమాండ్..
- 2023 నియామకాల చట్టాన్ని రద్దు చేయాలని తీర్మానం
- బ్యాలెట్ పేపర్లతోనే ఎన్నికలు నిర్వహించాలని పట్టుబాటు

ఢిల్లీలో మాక్ పార్లమెంట్

పేదరికం తగ్గింపులో భారత్ పురోగతి!

- ప్రపంచ బ్యాంక్ గణాంకాలే నిదర్శనం.. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్య
- 57.7 శాతం నుంచి 16.1 శాతానికి పేదరికం తగ్గింపు
- 49.6 కోట్ల మంది పేదరిక రేఖ నుంచి బయటకు
- సంక్షేమ పథకాలతో చివరి లబ్ధిదారుడికి ప్రయోజనాలు
- కాంగ్రెస్ పాలనతో పోల్చిన కిషన్‌రెడ్డి

హైదరాబాద్

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ పాలనలో దేశంలో పేదరికం తగ్గిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. ప్రపంచ బ్యాంక్ విడుదల చేసిన పావర్టీ అండ్ ఈక్విటీ బ్రీఫ్ గణాంకాలను ఉటంకిస్తూ.. 2011 నుంచి 2023 మధ్య కాలంలో 49.6 కోట్ల మంది భారతీయులు పేదరికం నుంచి బయటపడ్డారని తెలిపారు. ఈ కాలంలో పేదరిక రేటు 57.7 శాతం నుంచి 16.1 శాతానికి తగ్గినట్లు పేర్కొన్నారు. రోజుకు మూడు డాలర్ల ఆదాయ పరిమితి ఆధారంగా - మిగతా3లో

అన్నదాతకు నవంబర్

వానలే ఆశ!

- అడుగంటుతున్న జలాశయాలు.. ఎండుతున్న పంటలు..
- ఎండిపోతున్న ప్రాజెక్టులు.. తరుముకొస్తున్న కరువు..
- నవంబర్ అన్నదాతను ఆదుకుంటుందా..?
- ఏపీ, తెలంగాణలో వర్షాభావ పరిస్థితులు
- ఏపీలో 30.5 శాతం.. తెలంగాణలో 25 శాతం వర్షపాతం లోటు
- వానల కోసం ఎదురుచూస్తున్న రైతులు
- రబీ సాగుపై నీటి కొరత ప్రభావం
- చేతికొచ్చిన పంటను కాపాడుకోవడమే సవాల్

అమరావతి / హైదరాబాద్

వానాకాలం ముగింపు దశకు చేరుకుంటున్నా ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వ్యవసాయ రంగం ఆందోళనకర పరిస్థితులను ఎదుర్కొంటోంది. ఖరీఫ్ పంటలు చేతికొచ్చే సమయంలో పొలాల్లో తేమ తగ్గిపోవడం, చెరువులు, జలాశయాల్లో నీటిమట్టాలు పడిపోవడం, భూగర్భ జలాలు అడుగంటడం రైతులను కలవరపెడుతున్నాయి. ఇప్పటికే వర్షాభావ పరిస్థితులు నెలకొన్న ప్రాంతాల్లో పంటలను కాపాడుకోవడం కష్టంగా మారింది. మరోవైపు రబీ సాగుకు నీటి - మిగతా3లో



బంగాళాఖాతంలో కొత్త వాయుగుండం

- ఇస్రో శాటిలైట్ కెమెరాకు చిక్కిన దృశ్యాలు
- బంగాళాఖాతంలో ఏర్పడిన కొత్త వాతావరణ వ్యవస్థ
- ఇస్రోకు చెందిన ఇన్ శాట్–3డీఎస్ శాటిలైట్ ద్వారా గుర్తింపు
- ఆంధ్రప్రదేశ్ తీరం వైపు కదులుతున్న అల్పపీడనం
- ఏపీ తీరంలో అతి భారీ వర్షాలు, ఈదురుగాలులకు అవకాశం

అఖండ భారత రూపశిల్పికి ఘన నివాళి!

- జాతి ఉక్కుమనిషి పటేల్‌కు ప్రధాని, రాష్ట్రపతి వందనం
- స్టాచ్యూ ఆఫ్ యూనిటీ వద్ద మోదీ పుష్పాంజలి
- ఆధునిక భారత నిర్మాణంలో పటేల్ పాత్ర చారిత్రాత్మకం: ముర్ము
- దేశ ఐక్యతకు ఆయన ఆశయాలే మార్గదర్శకం: అమిత్ షా

ఇంధన సరఫరాలో ఆంక్షలు.. అడ్డంకులు వద్దు!

- జీ20 వేదికగా భారత్ గళం.. జైశంకర్ కీలక వ్యాఖ్యలు
- చమురు రవాణా మార్గాలకు ఆటంకాలు సృష్టించొద్దు
- సైనిక చర్యలతో సమస్యలు పరిష్కారం కావు.. దౌత్యానికే ప్రాధాన్యం
- ఎల్‌పీజీ సరఫరాలో స్థిరత్వం తప్పనిసరి

శ్లోక ద స్కూల్‌లో ఘనంగా 'అన్వయ -- ఎడ్యుఫెయిర్'

శాస్త్రీయ ప్రయోగాలు, వినూత్న ప్రాజెక్టులతో విద్యార్థుల ప్రతిభాపాటవాలు

మేడ్చల్ అక్టోబర్ 31 శుభోదయ డైనమిక్ : మణికొండలోని శ్లోక ద స్కూల్‌లో శనివారం 'అన్వయ -- ఎడ్యుఫెయిర్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా దృక్పథం, సృజనాత్మకత, పరిశోధనా ఆసక్తిని పెంపొందించడమే లక్ష్యంగా ఈ విద్యా ప్రదర్శనను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ప్రముఖ శాస్త్రవేత్త, పరిశోధకులు ప్రొఫెసర్ డాక్టర్ రవిచంద్ర గుండకరం ముఖ్య అతిథిగా హాజరు కాగా. పాఠశాల చైర్మన్ వెంకట్ రెడ్డి, డైరెక్టర్ వినోదా రెడ్డి, ప్రిన్సిపల్ తనుశ్రీ విశ్వాస్ ముఖ్య అతిథికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన వివిధ శాస్త్రీయ ప్రయోగాలు, వినూత్న నమూనాలను ముఖ్య అతిథి ఆసక్తిగా పరిశీలించారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన ఆర్గానిక్ ఫార్మింగ్, వర్షపు నీటి సంరక్షణ, సౌర కుటుంబం, రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , కోడింగ్ తదితర అంశాలపై విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు ప్రత్యేక ఆకర్షణగా నిలవగా. విద్యార్థులు తమ ప్రాజెక్టుల పనితీరును, వాటి ఉపయోగాలను వివరించిన తీరు ముఖ్య అతిథిని ఆకట్టుకుంది. విద్యార్థుల ప్రతిభను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. తెలుగు, హిందీ, ఆంగ్ల భాషా విభాగాలు సంయుక్తంగా రూపొందించిన 'మన సంప్రదాయంలోనే సైన్స్ ఉంది -- దానిలో దాగిన విజ్ఞానాన్ని గుర్తిద్దాం' అనే ప్రత్యేక ప్రదర్శన కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. మన పూర్వీకుల ఆచారాలు, సంప్రదాయాలు, ఆహారపు అలవాట్లు, జీవన విధానాల్లో దాగి ఉన్న శాస్త్రీయ అంశాలను విద్యార్థులు వివరించిన తీరు అతిథులను విశేషంగా ఆకట్టుకుంది.

ఈ ఎడ్యుఫెయిర్‌కు పెద్ద సంఖ్యలో విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరయ్యారు. తమ పిల్లలు ప్రదర్శించిన ప్రతిభను చూసి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. పుస్తకాల్లోని విజ్ఞానాన్ని ప్రయోగాత్మకంగా అన్వయిస్తూ, సంప్రదాయ జ్ఞానాన్ని ఆధునిక శాస్త్రసాంకేతికతతో అనుసంధానించిన 'అన్వయ -- ఎడ్యుఫెయిర్' విద్యార్థుల్లో నూతన ఆలోచనలు,

ఆవిష్కరణల పట్ల ఆసక్తి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు దోహదపడింది.

వరుస దొంగతనాలు పాల్పడుతున్న నిందితుని పట్టుకున్న కుషాయిగూడ పోలీసులు

నిందితుడు నుండి 37.5 తులాల బంగారు ఆభరణాలు, ఇతర వస్తువులు స్వాధీనం ..

మేడ్చల్--మల్కాజిగిరి, అక్టోబర్ 31 శుభోదయ డైనమిక్ :వరుస దొంగతనా లకు పాల్పడుతూ పోలీసులకు సవాల్‌గా మారిన నిందితుడిని కుషాయిగూడ పోలీసులు అదుపులోకి తీసుకొని నిందితుడు నుండి 37.5 తులాల బంగారు ఆభరణాలు, రెండు ద్విచక్ర వాహనాలు మరియు స్మార్ట్ వాచ్ స్వాధీనం చేసుకున్నామని . మల్కాజ్ గిరి పోలీస్ కమిషనర్ బి సుమతి తెలిపారు. ఈ కేసు సంబంధించిన పూర్వపరాలను విలేకరుల సమావేశంలో కమిషనర్ వెల్లడించారు. సి పి మాట్లాడుతూ అక్టోబర్ 31వ తేదీ ఉదయం 11:30 గంటల సమయంలో కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చర్లపల్లి ఎక్స్ రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా మోటార్ సైకిల్ పై ఉన్న నిందితుడిని పట్టుకొని పోలీసులు విచారించగా. నిందితుడు తెలంగాణకు మహబూబాబాద్ నెల్లికుదురు రాతిరం తండాకు చెందిన 23 ఏళ్ల గుగులోతు నవీన్ అని పేరు తెలపగా పూర్తిగా విచారించగా. అతనిపై కుషాయిగూడ, హయత్‌నగర్, ఘట్‌కేసర్, మేడిపల్లి తదితర పోలీస్ స్టేషన్ల పరిధిలో మొత్తం పది దొంగతనం కేసులు ఉన్నట్లు తెలిపారు.. అదేవిధంగా
2026 అక్టోబర్ 20వ తేదీన ఏఎస్ రావు నగర్‌లోని ఓ ఇంట్లో చోరీ జరిగిన కేసులో ప్రధాన నిందితుడని పేర్కొన్నారు. ఏఎస్ రావు నగర్ రుక్మిణి కాలనీలో ఇంటి యజమాని మధుసూదన్ (47) ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లిన సమయంలో నిందితుడు ఇంట్లోకి ప్రవేశించి సుమారు 37.1 గ్రాముల బంగారు ఆభరణాలతో పాటు ఇతర వస్తువులను అపహరించినట్లు కమిషనర్ సుమతి వెల్లడించారు. నిందితుడు నవీన్ పదవ తరగతి వరకు చదివి వ్యసనాలకు లోనై డబ్బుల కోసం దొంగతనాలకు పాల్పడుతున్నాడని, రాత్రి సమయాలలో తాళం వేసిన ఇళు ్లలను టార్గెట్ చేసుకొని దొంగతనం చేసేవాడని తెలిపారు. గతంలో జనగామ పరిధిలో కూడా ఇతనిపై కేసులు నమోదయాయని వెల్లడించారు. నిందితుడి నుండి 37.5 తులాల బంగారం మరియు రెండు బైకులు స్మార్ట్ వాచ్ స్వాధీనం చేసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వరుస దొంగతనాలు పాల్పడుతూ తప్పించుకునీ తిరుగుతున్న నిందితుని పట్టుకున్నందుకు కుషాయిగూడ ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డిని, డి ఐ వెంకటేశ్వర్లను, సబ్ ఇన్స్పెక్టర్లను మరియు పోలీసులను కమిషనర్ అభినందించారు.

ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకుల ఘన నివాళులు

శుభోదయ డైనమిక్ న్యూస్, హుజూర్‌నగర్ రూరల్:బూరుగడ్డ మాచవరం గ్రామంలోని పాత గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద భారత మాజీ ప్రధాని, ఉక్కు మహిళ ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మాచవరం గ్రామ శాఖ అధ్యక్షుడు రాగం నాగయ్య ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా నాయకులు ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలను, ఆమె నాయకత్వ పటిమను స్మరించుకున్నారు. దేశ సమగ్రత, సమైక్యత కోసం ఆమె చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ప్రజా సంక్షేమం, పేదల అభ్యున్నతి కోసం ఆమె తీసుకున్న నిర్ణయాలు నేటికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హుజూర్‌నగర్ మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, ఉపసర్పంచ్ గడ్డం నాగయ్య, వేణుగోపాల దేవాలయ మాజీ చైర్మన్ యరగాని గురవయ్య, శివాలయం చైర్మన్ చిమట సైదులు, కనకదుర్గమ్మ ఆలయ చైర్మన్ బత్తిని వెంకన్న పాల్గొన్నారు. అలాగే వార్డు సభ్యులు గువ్వల ఆంజనేయులు,

యరగాని లక్ష్మీ సైదులు, వర్కింగ్ ప్రెసిడెంట్ శీలం సైదులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం సత్యం, గూడెపు రాములు, నందిగామ రాములు, యరగాని వెంకన్న, మాదుగుల శేఖర్, పార్తన బోయిన గంగయ్య, గూడెపు శంబయ్య, కందుకూరి నర్సింహ, గువ్వల నరేష్, గంధం అంజి, సోమపంగు మట్టపల్లి, బత్తిని వెంకటేష్, గూడెపు నవీన్, ఉదయ్, తాళ్ళ సురేష్, బెల్లంకొండ గురవయ్య, కొత్తపల్లి బ్రహ్మచారి, బెల్లంకొండ మట్టపల్లి, రాగం అంజయ్య, బత్తిని చిన్న గోపయ్య తదితరులు పాల్గొని ఇందిరాగాంధీకి నివాళులర్పించారు.

కోదాడలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల నమోదు

కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి

కోదాడ, అక్టోబర్ 31, శుభోదయ డైనమిక్ వార్త: వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం కోదాడ పట్టణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయకర్త, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశాల మేరకు, కోదాడ పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ నయీమ్ ఆధ్వర్యంలో 31వ వార్డులో వార్డు ఇన్‌చార్జి చలిగంటి వెంకట్ నేతృత్వంలో ఓట్ల నమోదు కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకోవాలని నాయకులు సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సంపేట ఉపేందర్, 16వ వార్డు ఇన్‌చార్జి కరీముల్లా బాబా, 35వ వార్డు ఇన్‌చార్జి బత్తుల ఉపేందర్,

కందుల శ్రీకాంత్, పొదిల క్రాంతి, పిట్టల భాగ్యమ్మ, 12వ వార్డు ఇన్‌చార్జి రాజేష్, లాజర్, జానీ, సిద్ధు, రమేష్, బొల్లం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమం

బూరుగడ్డలో ఇందిరాగాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకుల ఘన నివాళులు

శుభోదయ డైనమిక్ న్యూస్, హుజూర్‌నగర్ రూరల్:బూరుగడ్డ గ్రామంలో భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని నూతన గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న ఇందిరాగాంధీ విగ్రహానికి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గువ్వల నాగేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలను, ఆమె రాజకీయ ప్రస్థానాన్ని నాయకులు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ ఎరగాని భిక్షం, సొసైటీ చైర్మన్ మేకపోతుల వెంకయ్య, ఉపసర్పంచ్ గడ్డం నాగయ్య, మండల కార్యదర్శి యరగాని నరసింహారావు, ఎరగాని మట్టపల్లి, వర్కింగ్ ప్రెసిడెంట్ సోమగాని నాగేశ్వరరావు, కార్యదర్శి ఎరగాని లక్ష్మణ్, వార్డు సభ్యుడు పెండెం మట్టపల్లి, ధర్మకర్త ఎరగాని సతీష్, కనకదుర్గమ్మ గుడి చైర్మన్ బత్తిని వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈడుపుగంటి రామకృష్ణ, ఎరగాని గురవయ్య, ఎరగాని సైదులు, బెల్లంకొండ మట్టపల్లి, పెనుబల్లి హనుమంతరావు, తురక వీరబాబు, సురభి పిచ్చయ్య, సురభి మట్టపల్లి, ఎరగాని అశోక్, జాజుల వీరకాశిం, కారింగుల పెద్ద సైదులు, పొదిల కొండయ్య, మాచవరం వర్కింగ్ ప్రెసిడెంట్ శీలం సైదులు, వేముల వెంకటేశ్వర్లు, కొత్తపల్లి బ్రహ్మం తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉగాండాపై భారత మహిళల కబడ్డీ జట్టు ఘన విజయం

అహ్మదాబాద్, శుభోదయ డైనమిక్ వార్త తొలి కామన్వెల్త్ కబడ్డీ ఛాంపియన్‌షిప్‌లో భారత మహిళల జట్టు అద్భుత ప్రతిభ కనబరిచింది. ఫైనల్ పోటీలో ఉగాండా జట్టును 35--15 పాయింట్ల తేడాతో ఓడించి స్వర్ణ పతకాన్ని సాధించింది. మ్యాచ్ ప్రారంభం నుంచే భారత క్రీడాకారిణులు దూకుడుగా ఆడుతూ రైడింగ్, డిఫెన్స్ విభాగాల్లో ఆధిపత్యం ప్రదర్శించారు. ప్రత్యర్థి జట్టుకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా 20 పాయింట్ల ఆధిక్యంతో విజయం సాధించి ఛాంపియన్‌గా నిలిచారు. తొలి కామన్వెల్త్ కబడ్డీ ఛాంపియన్‌షిప్‌లోనే స్వర్ణ పతకం సాధించడంతో భారత జట్టుపై దేశవ్యాప్తంగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

రామానుజన్ గణిత ఒలంపియాడ్ లో సత్తా చాటిన జయ స్కూల్ విద్యార్థులు

శుభోదయ డైనమిక్ న్యూస్, అక్టోబర్ 31, సూర్యాపేట :రామానుజన్ గణిత అకాడమీ రామచంద్రపురం వారు నిర్వహించిన గణిత ఒలంపియాడ్ లో సూర్యాపేట జయ స్కూల్ నుండి 94 మంది విద్యార్థులు రెండవ లెవెల్ కు అర్హత సాధించారని స్కూల్ కరెస్పాండెంట్ జయ వేణుగోపాల్ పేర్కొన్నారు 5వ తరగతి నుండి 13 మంది విద్యార్థులు, 6వ తరగతి నుండి 11 మంది విద్యార్థులు, 7వ తరగతి నుండి 17 మంది విద్యార్థులు, 8వ తరగతి నుండి 19 మంది విద్యార్థులు, 9వ తరగతి నుండి 19 మంది విద్యార్థులు, పదవ తరగతి నుండి 15 మంది విద్యార్థులు అర్హత సాధించారు పాఠశాలలో గణితం పై నిర్వహించే వివిధ కార్యక్రమాలు వర్క్ షాప్ లు అత్యుత్తమ ప్రోగ్రాంల ద్వారా టాలెంట్ టెస్ట్ లలో జయ విద్యార్థులు విజయం సాధిస్తున్నారని తెలిపారు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తోడ్పాటు నిచ్చిన ఉపాధ్యాయ బృందానికి జయ స్కూల్ కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి లు అభినందించారు. తమ పాఠశాలకు సహాయ సహకారాలు అందిస్తున్న తల్లిదండ్రులకు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

నల్లబ్యాడ్జీలు ధరించి ఉపాధ్యాయుల నిరసన

నడిగూడెం, అక్టోబర్ 31 (శుభోదయ డైనమిక్ వార్త):మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరుతూ మీా-జీూజ (మోడల్ స్కూల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం కరివిరాల తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఐదు రోజుల ఉద్యమ కార్యాచరణలో భాగంగా మొదటి రోజు మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులందరూ నల్లబ్యాడ్జీలు ధరించి శాంతియుతంగా నిరసన తెలిపారు. ఇతర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా 010 పద్దు ద్వారా నెలవారీ వేతనాలు చెల్లించాలని, మరణించిన ఉపాధ్యాయుల కుటుంబ సభ్యులకు అర్హత ఆధారంగా కారుణ్య నియామకాలు కల్పించాలని, సర్వీస్ నిబంధనల ప్రకారం పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. అర్హులైన ు+ు ఉపాధ్యాయులకు నోషనల్ ప్రయోజనాలు మంజూరు చేయడంతో పాటు ఎదీ ఉపాధ్యాయుల జీతాలు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు.
ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలను ప్రభుత్వం గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఉపాధ్యాయులు విజ్ఞప్తి చేశారు. ఐదు రోజుల ఉద్యమ కార్యాచరణలో భాగంగా తదుపరి దశల్లో మండల, జిల్లా స్థాయిలతో పాటు ప్రజాప్రతినిధులకు తమ సమస్యలను తెలియజేస్తూ నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో తెలంగాణ మోడల్ స్కూల్ కరివిరాల ఉపాధ్యాయ బృందం ఐక్యంగా పాల్గొని తమ డిమాండ్లకు మద్దతుగా నిరసన వ్యక్తం చేసింది.

బూరుగడ్డ శ్రీ ఆది వరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి దేవస్థానం లో సీనియర్ సివిల్ జడ్జి

శుభోదయ డైనమిక్ న్యూస్ హుజూర్ నగర్ రూరల్: శ్రీ ఆదివరాహ లక్ష్మీ నృసింహ వేణుగోపాల స్వామి దేవస్థానం లో హుజూర్ నగర్ సీనియర్ సివిల్ జడ్జి సక్కా శ్యాంసుందర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి, చైర్మన్, సర్పంచ్ ఆలయ అర్చకులు న్యాయమూర్తికి స్వాగతం పలికి ఆలయ విశిష్టతను వివరించి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనం తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో:- ఆలయ కార్యనిర్వహణాధికారి నాగేళ్ల శంభి రెడ్డి, చైర్మన్ యరగాని బిక్షం గౌడ్, గ్రామ సర్పంచ్ యరగాని రాధా నాగరాజు, ఆలయ ధర్మకర్తలు:-లి యరగాని సతీష్ గౌడ్. ప్రార్థన బోయిన గంగయ్య. గూడెపు నాగలింగం. అద్దంకి సంధ్య నాగేశ్వరావు. పిట్టల గురవయ్య. కస్తల శంకర్. ఆలయ అర్చకులు ముదంబై హరీష్ కుమారా చార్యులు. హుజూర్ నగర్ ఎస్ ఐ చలికంటి నరేష్ న్యాయవాదులు కల్లు శ్రీనివాసరావు, నాగేష్ రాథోడ్, శంకర్ నాయక్, చనగాని మహేష్, ఆలయ సిబ్బంది యరగాని కిరణ్ గౌడ్, రమేష్, ఉపేందర్. మరియు మండల న్యాయ సేవ అధికార సంస్థ సిబ్బంది అనిత, సుశీల, న్యాయశాఖ సిబ్బంది నాగరాజు, జానయ్య, పోలీస్ శాఖ సిబ్బంది ఎర్రమళ్ళ ప్రవీణ్, నరేష్, పారా లీగల్ వాలంటీర్లు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి - కోదాడలో నివాళులర్పించిన కాంగ్రెస్ శ్రేణులు

కోదాడ, శుభోదయ డైనమిక్ వార్త అక్టోబర్ 31: ఈరోజు కోదాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారతదేశ తొలి మహిళా ప్రధాని, భారతరత్న స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. కోదాడ ఖమ్మం క్రాస్ రోడ్డు నందు గల ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కోదాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు కోదాడ ఖమ్మం క్రాస్ రోడ్డులోని ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు.

ఘనంగా సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి, ఇందిరా గాంధీ వర్ధంతి

విద్యార్థులతో జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేయించిన కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్

నేరేడుచర్ల, అక్టోబర్ 31, శుభోదయ డైనమిక్ వార్త ప్రభుత్వ జూనియర్ కళాశాల నేరేడుచర్లలో శనివారం సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి, మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ పి. వెంకటరమణ వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సర్దార్ వల్లభభాయ్ పటేల్ దేశంలోని స్వదేశీ సంస్థానాలను ఏకం చేసి భారతదేశ ఐక్యతకు కృషి చేసిన మహనీయుడని, అందుకే ఆయన ఉక్కు మనిషిగా పేరుపొందారని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో భారత జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణలో నేరేడుచర్ల పాఠశాలకు ప్రథమ బహుమతి

రూ.20 వేల నగదు పురస్కారం.. ఉపాధ్యాయులు, విద్యార్థుల సమిష్టి కృషికి గుర్తింపు

నేరేడుచర్ల, అక్టోబర్ 31, శుభోదయ డైనమిక్ వార్త పాఠశాలల్లో పర్యావరణ పరిరక్షణకు చేపడుతున్న కార్యక్రమాలను గుర్తిస్తూ ఐ+ఈ (కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్), తెలంగాణ ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జిల్లా స్థాయి ప్రథమ బహుమతిని సాధించింది. ఈ సందర్భంగా పాఠశాలకు రూ.20 వేల నగదు పురస్కారం అందజేశారు. పాఠశాలలో పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం, మొక్కల పెంపకం, పారిశుద్ధ్య నిర్వహణ, వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల సమిష్టి కృషి, అంకితభావం వల్లే ఈ గుర్తింపు లభించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టుమారు, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల తరఫున పీఈటీ, పాఠశాల యంగ్ ఎర్త్ లీడర్స్ మెంటర్ ఎం. యాదగిరి అవార్డును స్వీకరించారు.

రాఘవాపురం ఎక్స్ రోడ్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం

శుభోదయ డైనమిక్ న్యూస్ మోతె: అక్టోబర్ 31 వరంగల్--ఖమ్మం--నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఈరోజు మోతె మండలంలోని రాఘవాపురం ఎక్స్ రోడ్‌లో నిర్వహించారు. కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ గారి ఆదేశాల మేరకు, జిల్లా పార్టీ నాయకులు ఏలూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ మద్ది మధుసూదన్ రెడ్డి, భల్లుతండా మాజీ సర్పంచ్ భూక్యా గాంధీ, మాజీ ఉపసర్పంచ్ కారింగుల కమలాకర్ గౌడ్, 7వ వార్డు సభ్యుడు మండవ రాము, భల్లుతండా గ్రామశాఖ అధ్యక్షులు భూక్యా మల్సూర్, పాలకూరి లింగయ్య, బత్తిని క్రాంతి కుమార్, బొర్రాజు లింగయ్య, శ్రీమాన్ చారి, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

ఉర్లుగొండ సర్పంచ్ ని పరామర్శించిన వేనేపల్లి చందర్రావు

శుభోదయ డైనమిక్ న్యూస్ మోతె అక్టోబర్ 31 మోతె మండలం ఉర్లుగొండ సర్పంచ్ మొక్క వెంకన్నప్రమాదవశాత్తు కాలు విరిగిన విషయం తెలుసుకొనిఉర్లుగొండ గ్రామానికి వచ్చి మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు పరామర్శించి ఆరోగ్య విషయం తెలుసుకున్నారు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

డిఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి కవిత బాబురావు ఘనంగా జన్మదిన వేడుకలు

హుజూర్‌నగర్ మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ మరియు కౌన్సిలర్ల ఆధ్వర్యంలో డిఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్, 14వ వార్డు కౌన్సిలర్ దగ్గుపాటి కవిత బాబురావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కోతి సంపత్ రెడ్డి , పులిచింతల వెంకటరెడ్డి, అట్లూరి మంజులమ్మ, దొంతిరెడ్డి పద్మమ్మ, జక్కుల మల్లయ్య, బెల్లంకొండ శ్రీనివాస్. కేల నాగేశ్వరరావు, చెన్నగాని సైదులు, నందిగామ శ్రీనివాస్, మేదారి సైదులు, ఎడ్ల విజయ్, కోడి ఉపేందర్, నల్లగొండ సుజాత చంటి, చిట్టిపోతుల రమేష్, అమరారపు ప్రవీణ్, చిన్నపంగు ప్రవీణ్ తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

రామంతాపూర్ పెద్ద చెరువు పరిధిలో హైడ్రా కూల్చివేతలు.

మేడ్చల్ - మల్కాజ్ గిరి అక్టోబర్ 31 శుభోదయ డైనమిక్ : రామంతాపూర్ లోని పెద్ద చెరువు పరిధిలో హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. పెద్ద చెరువు ఎఫ్ఎటీఎల్ పరిధిలో ఉన్న భారీ షెడ్డు తొలగించారు. అయితే, గత 40 ఏళ్లుగా పన్నులు, విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్నామని, ఇన్నేళ్ల తర్వాత తమ ఆస్తిని కూల్చివేయడం బాధాకరమని యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూడు రోజులుగా అధికారులు సర్వే కోసం వస్తుండటంతో తాము హైకోర్టును ఆశ్రయించామని తెలిపారు. ముందుగా చెరువు ఎఫ్ఎటీఎల్ హద్దులను స్పష్టంగా నిర్ధరించిన తర్వాతే చర్యలు తీసుకోవాలని చెప్పినా.. ఫలితం లేకపోయిందని వాపోయారు. చట్టబద్ధంగా ఉన్న భూముల విషయంలో ప్రభుత్వం నిబంధనల ప్రకారం.. సరైన ప్రక్రియను అనుసరించిన తర్వాతే చర్యలు చేపట్టాలని యజమానులు విజ్ఞప్తి చేస్తున్నారు. దశాబ్దాలుగా పన్నులు చెల్లిస్తున్న తమ ఆస్తిపై ఇప్పుడు చర్యలు తీసుకోవడం అన్యాయమని ఆరోపిస్తున్నారు.

పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి: మొక్క బిక్షపతి

నడిగూడెం, అక్టోబర్ 31 (శుభోదయ డైనమిక్ వార్త): 2023 సంవత్సరానికి ముందు డిగ్రీ పూర్తి చేసుకున్న పట్టభద్రులందరూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు పొందేందుకు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని నడిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొక్క బిక్షపతి కోరారు. శనివారం నడిగూడెం మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 6వ తేదీలోపు పట్టభద్రులంతా ఓటరు నమోదును పూర్తి చేసుకోవాలని సూచించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు సుమారు 70 వేలకు పైగా ఉద్యోగ నియామకాలు చేపట్టినట్లు తెలిపారు. నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రామ్‌రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గురించి ప్రస్తావిస్తూ, పట్టభద్రులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉత్తమ్ దంపతుల సహకారంతో నడిగూడెం గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తా: వంగవీటి రామారావు

నడిగూడెం, అక్టోబర్ 31 (శుభోదయ డైనమిక్ వార్త): రాష్ట్ర మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిల సహకారంతో నడిగూడెం శాఖా గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తానని సూర్యాపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. శనివారం నడిగూడెం మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయాన్ని ఆయన సందర్శించి పరిశీలించారు. పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు, గ్రంథాలయ పరిసరాలు, రిజిస్టర్లను తనిఖీ చేశారు. అనంతరం స్థానిక సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గ్రంథాలయానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టేలా మంత్రి ఉత్తమ్ దంపతుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. అలాగే బాలికలకు అవసరమైన వసతులు కల్పించాలని కోరుతూ సర్పంచ్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులు చైర్మన్‌కు వినతిపత్రం అందజేశారు.

కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన సైబరాబాద్ ట్రాఫిక్ డీసీపీ-2 శేషాద్రిణి రెడ్డి

మేడ్చల్--మల్కాజిగిరి, అక్టోబర్ 31 శుభోదయ డైనమిక్ : కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో సైబరాబాద్ ట్రాఫిక్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ-2) శేషాద్రిణి రెడ్డి, ఐపీఎస్ శనివారం వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, సిబ్బంది పనితీరును ఆమె సమీక్షించారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, అధికారుల పనితీరును అంచనా వేశారు. స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, నిర్వహణ తీరును పరిశీలించారు. రోజువారీ ట్రాఫిక్ విధుల నిర్వహణపై సమీక్షిస్తూ, సిబ్బంది క్రమశిక్షణ, నిబద్ధత, అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు డీసీపీ సూచించారు. వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా నిరంతరం పర్యవేక్షించాలని, ప్రధాన కూడళ్ల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ రహదారి భద్రతను మెరుగుపరచాలని స్పష్టం చేశారు.

చింతల్‌లో 536 గ్రాముల గసగసాల పొట్టు స్వాధీనం.. ఇద్దరు అరెస్ట్

మేడ్చల్--మల్కాజిగిరి, అక్టోబర్ 31 శుభోదయ డైనమిక్ : అక్రమ మాదక ద్రవ్యాల విక్రయాలపై చేపట్టిన ప్రత్యేక దాడుల్లో భాగంగా ఎక్సైజ్ శాఖకు చెందిన స్టేట్ టాస్క్‌ఫోర్స్ బృందం చింతల్--షాపూర్‌నగర్ ప్రాంతంలో బైక్‌లపై తిరుగుతూ గసగసాల పొట్టు విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసింది. ఎస్ టి ఎఫ్ సీఐ గణపతి రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నిందితులను ఓం ప్రకాష్ చనగర్ (29), రాజేందర్ (32)గా గుర్తించారు. వీరిని విక్రయాలు చేస్తుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని, వారి వద్ద నుంచి 536 గ్రాముల గసగసాల పొట్టుతో పాటు రెండు ద్విచక్ర వాహనాలు, ఈ అక్రమ కార్యకలాపాలకు ఉపయోగించిన మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

11 ఏళ్లుగా నిరంతర సేవా ప్రస్థానం. . 12వ వసంతంలోకి ఓపెన్ ఐస్ సొసైటీ!

చిన్న ఆలోచనతో ప్రారంభమై.. ఎన్నో సేవా కార్యక్రమాలకు స్ఫూర్తిగా నిలిచిన ఓపెన్ ఐస్ సొసైటీ

శుభోదయ డైనమిక్ న్యూస్, హుజూర్ నగర్: ఒక చిన్న ఆలోచనతో ప్రారంభమైన ఓపెన్ ఐస్ సొసైటీ సేవా ప్రస్థానం నేటితో 11 సంవత్సరాలు పూర్తి చేసుకుని 12వ సంవత్సరంలోకి అడుగుపెడుతోంది. 30-10-2015న సొసైటీ ఆధ్వర్యంలో తొలి సేవా కార్యక్రమాన్ని ప్రారంభించి, నేటి వరకు నిరంతరంగా పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ముందుకు సాగుతోంది. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు రవీందర్, ప్రధాన కార్యదర్శి సులువ శ్రీను మాట్లాడుతూ.. ఈ 11 సంవత్సరాల సేవా ప్రయాణంలో తమకు అండగా నిలిచి, విలువైన సహాయ సహకారాలు, ప్రోత్సాహం అందించిన ప్రతి సభ్యునికి, శ్రేయోభిలాషికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సేవా ప్రస్థానంలో ప్రత్యేకత ఏమిటంటే.. ఏ ఒక్కరినీ ఫోన్ చేసి ఒక్క రూపాయి కూడా అడగకుండా, ఎవరికీ ఆర్థిక భారం మోపకుండా, కేవలం చిట్ నిర్వహణ ద్వారా వచ్చిన కమిషన్ ఆధారంగానే ఇప్పటివరకు సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ 11 సంవత్సరాల కాలంలో అవసరంలో ఉన్నవారికి ఆర్థిక చేయూత అందించడం, పేదలకు సహాయం చేయడం, విద్యార్థులను ప్రోత్సహించడం, సమాజంలో మానవత్వం, సేవాభావాన్ని పెంపొందించేలా పలు కార్యక్రమాలు చేపట్టడం ఎంతో సంతృప్తినిచ్చిందని పేర్కొన్నారు. సేవ చేయడానికి డబ్బు ఒక్కటే ముఖ్యం కాదని, మంచి మనసు, మంచి ఆలోచన, పట్టుదల ఉంటే చిన్న ఆదాయంతో కూడా గొప్ప సేవా కార్యక్రమాలు నిర్వహించవచ్చని తమ 11 ఏళ్ల ప్రయాణం నిరూపించిందన్నారు. రాబోయే రోజుల్లో మరింత మందికి సహాయం అందిస్తూ, మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతూ సమాజానికి తమ వంతు బాధ్యతగా ముందుకు సాగుతామని తెలిపారు. ఈ సేవా ప్రయాణానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరి సూచనలు, సలహాలు, ప్రోత్సాహం భవిష్యత్తులోనూ ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు.

మన లక్ష్యం ప్రచారం కాదు.. సేవ!

మన ఆశయం గుర్తింపు కాదు.. మానవత్వం!

మన ప్రయాణం పదవుల కోసం కాదు.. పది మందికి ఉపయోగపడటం కోసం!

అని అధ్యక్షులు రవీందర్, ప్రధాన కార్యదర్శి సులువ శ్రీను పేర్కొంటూ ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు

భారతదేశ రాజ్యాంగాన్ని కాపాడుకుందాం.

సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎల్లావుల రాములు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్.

శుభోదయ డైనమిక్ న్యూస్ హుజూర్ నగర్: ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమంలో హనుమాన్ లింగయ్య భవన్ ముందు ఏఐటియుసి జెండాను సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎల్లావుల రాములు, జడ శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని, భారత ప్రజలను కాపాడుకోవాలని, కార్మిక హక్కులను కాపాడుకుంటూ కార్మిక ఉద్యమాలను నిర్మించాలని 107 సంవత్సరాల పోరాట చరిత్ర గలిగిన ఏఐటియుసి స్ఫూర్తితో కార్మికులు మరింత ఉత్సాహంతో ఉద్యమాలు నిర్వహించాలని వారి కోరారు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను. ప్రజల హక్కులను కాలరాస్తూ తమ పరిపాలన కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలను తయారు చేస్తున్నారని వారి విమర్శించారు. ఈ దేశంలో పుట్టి,పెరిగి అనేక ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్న ప్రజలను తమ ఓటు లేదని చెప్పటం సిగ్గుచేటని వారన్నారు, కేంద్రంలో ఉన్న ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను వెంటనే భర్త చేయాలని వాళ్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ నియోజకవర్గ ప్రాంతీయ గౌరవ అధ్యక్షులు ఇందిరాల వెంకటేశ్వర్లు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జట్టి ప్రసాద్ ఎన్ఎస్పి నాయకులు శీలం లక్ష్మీనరసయ్య తాటికొండ జయరాజు బెల్లంకొండ రామ్మూర్తి జక్కుల మల్లయ్య పనుగోతు గోపి రామిశెట్టి సుబ్బారావు ముసుకు ల జానయ్య దరా వీరస్వామి పంకజ్.అనీలు తదితరులు పాల్గొన్నారు.

దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం

నెక్లెస్ రోడ్ రైల్వే స్టేషన్‌లో 'రన్ ఫర్ యూనిటీ', 'ఇంటిగ్రిటీ వాక్‌థాన్' నిర్వహణ

మేడ్చల్ -మల్కాజ్ గిరి, అక్టోబర్ 31 శుభోదయ డైనమిక్ :: భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ 151వ జయంతిని పురస్కరించుకుని దక్షిణ మధ్య రైల్వే (రాజ=) ఆధ్వర్యంలో శనివారం జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రస్తుతం కొనసాగుతున్న విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా నెక్లెస్ రోడ్ రైల్వే స్టేషన్ వద్ద 'రన్ ఫర్ యూనిటీ', 'ఇంటిగ్రిటీ వాక్‌థాన్' కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత ఆయన పాల్గొన్న వారితో జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞతో పాటు నిజాయితీ, నైతిక విలువలకు సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం రన్ ఫర్ యూనిటీ, ఇంటిగ్రిటీ వాక్‌థాన్ కార్యక్రమాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు జనరల్ మేనేజర్ సత్య ప్రకాశ్, ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్ సిద్ధార్థ్ కతి, సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఆశిష్ మెహ్రోత్రాతో పాటు వివిధ శాఖల ఉన్నతాధి కారులు, రైల్వే ఉద్యోగులు, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది, క్రీడా బృందాల సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ మాట్లాడుతూ దేశ సమైక్యత కోసం సర్దార్ వల్లభభాయ్ పటేల్ అందించిన సేవలు, ఆయన దూరదృష్టితో కూడిన నాయకత్వం చిరస్మరణీయమని కొనియాడారు. దేశంలోని విభిన్న ప్రాంతాలు, భాషలు, సంస్కృతులను అనుసంధానిస్తూ భారతీయ రైల్వేలు కూడా జాతీయ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాల ప్రాధాన్యతను వివరిస్తూ రైల్వే సంస్థలో ప్రతి నిర్ణయం, ప్రతి కాంట్రాక్టులో పారదర్శకత, నిష్పక్షపాత వైఖరి, నిజాయితీతో కూడిన విధానాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. జాతీయ ఐక్యత, నైతిక విలువలు, పారదర్శక పాలన పట్ల రైల్వే ఉద్యోగుల నిబద్ధతను చాటుతూ ఈ కార్యక్రమాలు స్ఫూర్తిదాయకంగా ముగిశాయి.

డీజీపీ కార్యాలయంలో ఘనంగా వల్లభభాయ్ పటేల్ జయంతి

హైదరాబాద్ సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఐక్యత దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్) కార్యక్రమాన్ని శనివారం డీజీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐజీ (పిఎ ఎల్) గజరావు భూపాల్ పోలీసు అధికారులు, సిబ్బందితో జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ చేయించారు. మల్టీ జోన్-ఎ ఐజీ చంద్రశేఖర్ రెడ్డి దేశ సమైక్యత, సమగ్రత కోసం సర్దార్ వల్లభభాయ్ పటేల్ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. స్వాతంత్ర్యానంతరం సంస్థానాల విలీనంలో కీలక పాత్ర పోషించి దేశ ఐక్యతకు బలమైన పునాది వేశారని గుర్తుచేశారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ జాతీయ సమైక్యత, సమగ్రతను కాపాడేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐజీ (అడ్మిన్) అన్యోన్య, పలువురు పోలీసు అధికారులు, సీఏవోలు, ఏవోలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పాలకొల్లు లో మంత్రి నిమ్మల పరిశీలన

పాలకొల్లు ఆర్నాబ్ తుఫాన్ నేపథ్యంలో పాలకొల్లులోని ఏఎంసి ఇండోర్, పూలపల్లి, అడవి పాలెం విద్యుత్ కేంద్రాలను మంత్రి నిమ్మల రామానాయుడు సందర్శించారు. ప్రస్తుత స్థితిలో నెలరోజులు పట్టే విద్యుత్తు సరఫరా పునరుద్ధరణ పనులు వారం రోజుల్లోనే జరిగేలా వేగవంతంగా జరుగుతున్న పనులను స్వయంగా పరిశీలించారు. సీఎం చంద్రబాబు రి ఆదేశాలతో పెద్ద ఎత్తున మిషనరీతో పాటు, రాష్ట్రంలోని ఇతర జిల్లాలు, తెలంగాణ, ఒరిస్సా, ఝార్ఖండ్ తదితర ప్రాంతాల నుంచి వచ్చి రాత్రింబవళ్లు నిరంతరంగా శ్రమిస్తున్న విద్యుత్ సిబ్బంది తో మమేకమయ్యారు. వారిని అభినందించడం మరియు విద్యుత్ పునరుద్ధరణ పూర్తయ్యే వరకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని, కూటమి నాయకులు గ్రామాలలో అన్ని విధాలుగా సహకరించాలని కోరారు.

రాప్తాడు ఘటనపై స్పందించిన హోంమంత్రి అనిత

అమరావతి : రాప్తాడు ఘటనపై హోంమంత్రి అనిత స్పందించారు. పదో తరగతి విద్యార్థినిపై దాడి ఘటన అత్యంత దురదృష్టకరమని అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా

ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ సందీప్ కుమార్ రెడ్డి

నేరేడుచర్ల, అక్టోబర్ 31, శుభోదయ డైనమిక్ వార్త మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ 42వ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం నేరేడుచర్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకట్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల సందీప్ కుమార్ రెడ్డి పాల్గొని ఇందిరా గాంధీ సేవలను స్మరించుకున్నారు.

పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా రామారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లం చెట్ల రమేష్ బాబు, మాజీ సర్పంచ్ ఆకారం వెంకటేశ్వర్లు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ అనంత శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వెంకట సైదులు, మున్సిపల్ కౌన్సిలర్లు తాళ్ల లావణ్య, సురేష్ రెడ్డి, యారవ లక్ష్మి, శ్రీనివాస్, ఇంజమూరి శ్రీకాంత్, నన్నెపంగా శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు అలక శ్రావణ్ రెడ్డి, ఖాదర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చింతలచెరువు ప్రియాంక సైదులు, కత్తి శ్రీనివాస్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ దేవులపల్లి శంకరాచారి, ముత్యాల సహకార సంఘం చైర్మన్ పేరబోయిన వీరయ్య, కొంజేటి కరుణాకర్ రావు, మాజీ కౌన్సిలర్ ఆర్. నాగయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచ్చ శ్రీనివాస్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఆర్. పాండు నాయక్, చింతమల్ల సైదులు, మండల మాజీ యూత్ అధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యుడు కాలం సైదులు, కాంగ్రెస్ నాయకులు తాళ్ల రవీందర్ రెడ్డి, దిద్దకుంట్ల పురుషోత్తం రెడ్డి, మచ్చ రవి, సిద్ధపంగా రామకృష్ణ, సాయి, రవి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా రాష్ట్రీయ ఏక్తా దివస్ కార్యక్రమం

మునగాల, అక్టోబర్ 31, శుభోదయం డైనమిక్ న్యూస్ భారతదేశ తొలి ఉప ప్రధానమంత్రి, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని అక్టోబర్ 31న నిర్వహించిన రాష్ట్రీయ ఏక్తా దివస్ కార్యక్రమాన్ని మునగాల పోలీస్ స్టేషన్‌లో వీక్షించారు.గుజరాత్‌లోని ఏక్తా నగర్‌లో ఉన్న స్టాట్యూ ఆఫ్ యూనిటీ ప్రాంగణంలో కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన రాష్ట్రీయ ఏక్తా దివస్ పరేడ్ కార్యక్రమాన్ని మునగాల సీఐ ప్రతాప్ లింగం, ఎస్ఐ మల్లు సంజీవరెడ్డి ఆధ్వర్యంలో యువత, విద్యార్థులతో కలిసి సామాజిక మాధ్యమాల ద్వారా వీక్షించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మల్లు సంజీవరెడ్డి మాట్లాడుతూ దేశ ఐక్యత, సమగ్రత, సమైక్యతను కాపాడటంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. యువతలో జాతీయ భావం, ఐక్యతా స్ఫూర్తిని పెంపొందించడమే రాష్ట్రీయ ఏక్తా దివస్ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.

జనగణన--2027 నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

డిజిటల్ విధానంలో జనాభా వివరాల సేకరణ.. 40 ప్రశ్నలతో గణన

తప్పులు లేకుండా బాధ్యతాయుతంగా నిర్వహించాలి: కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట, అక్టోబర్ 31, శుభోదయం డైనమిక్ న్యూస్ సూర్యాపేట జిల్లాలో జనగణన--2027 రెండో విడత నిర్వహణకు అధికారులు సన్నద్ధమవుతున్నారు. ఇందులో భాగంగా శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెండో విడత జనగణన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ముఖ్య అతిథిగా హాజరై అధికారులకు పలు సూచనలు చేశారు.భారతదేశంలో తొలిసారిగా జనగణన--2027ను డిజిటల్ విధానంలో నిర్వహించనున్న నేపథ్యంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఖచ్చితమైన జనాభా వివరాలను సేకరించాలని కలెక్టర్ సూచించారు. ఎన్యూమరేషన్ బ్లాకుల ఏర్పాటు, సబ్ బ్లాకుల విభజన, ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్ల నియామకం, డిజిటల్ విధానంలో సమాచార నమోదు తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు.జిల్లా జనగణన ఇన్‌చార్జి ఇస్లావత్ హోబలాల్, మాస్టర్ ట్రైనర్ వై. జంగయ్య జనాభా గణన విధానాలు, సాంకేతిక అంశాలు, బ్లాకుల విభజన, సమాచార సేకరణపై అధికారులకు అవగాహన కల్పించారు.రెండో విడత జనగణనలో ప్రతి వ్యక్తికి సంబంధించిన వివరాలను 40 ప్రశ్నల ద్వారా సేకరించనున్నట్లు తెలిపారు. సాధారణ గృహాలు, సంస్థాగత గృహాలు, నిరాశ్రయుల వివరాలను కూడా ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. 2027 ఫిబ్రవరి 28వ తేదీ రాత్రి నిరాశ్రయుల జనాభా గణన చేపట్టనున్నట్లు వివరించారు. అర్హులైన ఒక్క వ్యక్తి కూడా గణన నుంచి మినహాయించబడకుండా అధికారులు, ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు బాధ్యతతో విధులు నిర్వహించాలని పేర్కొన్నారు.జనాభా గణనకు ముందు 15 రోజుల పాటు స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్) ప్రక్రియ నిర్వహించనున్నారు. ఈ సమయంలో ప్రజలు తమ కుటుంబ వివరాలను స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకొని జనగణనకు సహకరించాలని అధికారులు కోరారు.జనగణన ద్వారా సేకరించే ఖచ్చితమైన సమాచారం భవిష్యత్తులో ప్రభుత్వ అభివృద్ధి ప్రణాళికలు, మౌలిక సదుపాయాల కల్పన, సంక్షేమ పథకాల రూపకల్పనకు ఎంతగానో ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జనగణన--2027ను విజయవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా జనగణన అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, జిల్లా జనాభా గణన అధికారి ఎల్. కిషన్ తదితరులు పాల్గొన్నారు.

EDITOR & PUBLISHER : PARVATHAM PARAMESH, PLACE OF PUBLICATION : 4-68, LAL LAXMI PURAM, KALLURU, MEDARAM NEREDCHARLA RAOD, SURYAPET,TELANGANA - 508218.
PRINTER : LAXMI NARAYANA KARNATI, RATNA GRAPHICS, PRINTING PRESS (NAME & ADDRESS) 2-3-703/7, THIRUMALA NAGAR COLONY, OPPOSITE POLICE LINE, AMBERPET, HYDERABAD, TELANGANA - 500013. TGTEL/26/A2416, SHUBODHAYA DYNAMIC VAARTA